కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న బండి రమేష్ తదితరులు

బాలానగర్: సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చూసి పార్టీ పట్ల ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం బాలానగర్ పార్టీ కార్యాలయంలో కో ఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్‌రెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన ఫతేనగర్ డివిజన్ కార్యకర్తలు చంద్రశేఖర్, శైలు యాదవ్, శ్రీనివాస్, కుమార్‌గౌడ్, సాయిరాం తదితరులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి బండి రమేష్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సత్యం శ్రీరంగం, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, బ్లాక్ అధ్యక్షులు రమేష్, బాకీ, మాధురి రాము, దండు యాదగిరి, లక్ష్మణ్, ఇజాజ్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన వెంకటేశ్వరరావు..

ఆల్విన్‌కాలనీ: రాష్ట్ర జనసేన సీనియర్ నాయకుడు కె. వెంకటేశ్వరరావు శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్ల రామకృష్ణగౌడ్, రాజుబాబు, రాజకుమారి, తదితరులు ఉన్నారు.

జాన్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే గాంధీ తదితరులు



బీఆర్ఎస్‌లో చేరిక

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని మొగులమ్మ బస్తీకి చెందిన సీనియర్ నాయకుడు జాన్ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరి తిరిగి మళ్లీ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జాన్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారన్నారు. బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిలా పనిచేయాలని పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, సంజీవరెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, జంగయ్య యాదవ్, కాశీనాద్‌యాదవ్, చిన్నోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య శిబిరంలో మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర చార్య

బాలానగర్: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య అన్నారు. శనివారం ఫిరోజ్‌గూడలో రాఘవేంద్ర హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడుతూ.. ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందుకు వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ శిబిరంలో సుమారు 250 మందికి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కల్యాణ్, హరి, హాస్పిటల్ సిబ్బంది సునీల్, మౌనిక, ఇమానియేల్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి బీజేపీని గెలిపించండి

ఈటల రాజేందర్



మాట్లాడుతున్న బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ డివిజన్‌లోని మంజీరా హోమ్స్, సుశాంత అపార్టుమెంట్ వాసులతో శనివారం ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు ఉద్యోగాలు కావాలన్నా, దేశాభివృద్ధి కోసమైనా, ఈ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కావాలన్నా మళ్లీ మోదీనే ప్రధాని కావాలన్నారు. నేడు దేశంలో ఏ రాష్ట్రానికి వెళ్లినా, నేషనల్ హైవేలు, అద్భుతం నిర్మాణాలు జరిగాయని, నేడు రోజుకి 39 కిలో మీటర్ల చొప్పున నేషనల్ హైవేల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, బీజేపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐటీ ఉద్యోగులతో ఈటల సమావేశం..

కూకట్‌పల్లి వివేకానంద పబ్లిక్ స్కూలులో జరిగి ఐటీ ప్రొఫెషనర్ ఆత్మీయ సమావేశంలో ఈటల రాజేందర్ శనివారం పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ నేడు భారతీయులు ప్రపంచ దేశాల్లో తలెత్తుకొని జీవిస్తున్నారని, సోషల్ మీడియా ద్వారా ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు, ప్రధాని మోదీ గురించి సరైన ప్రచారాన్ని చేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈటల నవనీత్, వడ్డేపల్లి రాజేశ్వరరావు, సంతోష్, ఐటీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక..

కేపీహెచ్‌బీ డివిజన్ మంజీరా ట్రినిటీ హోమ్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అపార్టుమెంట్ వాసులతో బీజేపీ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం ఎంబీసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్‌పీఐ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పుష్పలత గౌడ్, విశ్వకర్మ సభ్యులు స్వప్న, ధర్మేంద్ర చారీ బీజేపీలో చేరారు.

రెంటల్స్.. జర జాగ్రత్త!

బ్రోకర్స్ యాప్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి

- ఇళ్ల ఫొటోలు చూసి మోసపోవద్దు
- చెక్ చేసుకోకుండా గూగుల్ పే, ఫోన్‌పే చేయొద్దు
- మాదాపూర్ క్రైం సీఐ రమేష్ నాయుడు



మాదాపూర్: ఇటీవల సైబర్ నేరాలు పెరిగిపోయాయి. చదువుకున్నవారు, ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ఈ మోసాల బారినపడుతున్నారు. లక్షల్లో డబ్బు పోగొట్టుకుంటున్నారు. జాబ్, లోన్, ఇన్‌స్టా, రిలేషన్ షిప్, డేటింగ్, మ్యాట్రిమొని, లాటరీ, హనీట్రాప్ పేరిట మోసగిస్తున్నారు. ఇదిలా ఉంటే నగరంలో అద్దె ఇళ్ల కోసం పలువురు బ్రోకర్‌లను, బ్రోకర్స్ యాప్‌లను వినియోగిస్తున్నారు. ఐటీ ప్రాంతం కావడంతో ఎక్కువ మంది ఇతర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వస్తున్నారు. ఈ క్రమంలో ఇళ్ల కోసం యాప్‌లను సంప్రదిస్తుండగా వారికి ఆకర్షణీయమైన ఇళ్ల ఫొటోలను, వివరాలు పంపించి వారి వద్ద నుంచి ఆధార్‌తో పాటు కొంత నగదును తీసుకుని రీఫండ్ అని చెప్పి మోసాలకు పాల్పడుతున్నారు. నగదు రాగానే ఫోన్‌లను స్విచ్ ఆఫ్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు పబ్లిక్ ప్రాంతాలలో, కార్యాలయాలలో, కమ్యూనిటీలలో, కాలనీలలో, అసోసియేషన్‌లలో ఆన్‌లైన్ మోసాల గురించి, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తున్నామని మాదాపూర్ క్రైం సీఐ రమేష్ నాయుడు తెలిపారు. సైబర్ బారిన పడి డబ్బు పోగొట్టుకుంటే గంట లోపల ఫోన్ 1930కి ఫిర్యాదు చేస్తే డబ్బు రికవరీ చేసే అవకాశం ఉంటుందన్నారు. పాస్‌పోర్టులు, పాన్‌కార్డులు, డ్రగ్స్ మీరు పంపించిన పార్సిల్‌లో ఉన్నాయి అని ఫోన్ కాల్స్‌తో భయభ్రాంతులను చేసి డబ్బు కాజేస్తున్నారని ఇలాంటి వాటిపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సైబర్ మోసాలపై ఆయన పలు విషయాలను సాక్షికి వెల్లడించారు.

ప్ర: ఎక్కువగా ఎలాంటి సైబర్ నేరాలు జరుగుతున్నాయి.?

జ: జాబులు ఇప్పిస్తామని, లోన్‌కు ఎలిజిబుల్ ఉందని, గిఫ్ట్ ఓచర్లు గెలుపొందారని, రిలేషన్‌షిప్, చాటింగ్, పార్సిల్స్ లాంటి వినూత్న రీతిలో ప్రజలను భయపెట్టి నగదు వసూలు చేస్తున్నారు. డబ్బు వచ్చిన తరువాత ఫోన్‌లు స్విచ్ఛాఫ్ చేస్తున్నారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఏదైన సమస్య వస్తే వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేయాలి.

ప్ర: రెంట్ కోసం వచ్చిన వారిని ఎలా మోసగిస్తున్నారు?

జ: మాదాపూర్ ఐటీ ప్రాంతం కావడంతో ఇళ్ల వెతుక్కోవడం కష్టంగా ఉండడంతో చాలామంది బ్రోకర్‌లను, యాప్‌లను వినియోగిస్తున్నారు. అందమైన ఇళ్లు చూపించి రెంట్ తక్కువ అని చెప్పి వారి వద్ద నుంచి సెక్యూరిటీ డిపాజిట్ 2వేలు, ఆధార్ కార్డు ఇవ్వాలని నమ్మబలికి వారి వద్ద నుంచి డబ్బును తీసుకుని ఫోన్ ఆఫ్ చేస్తున్నారు. చాలా మంది ఇలా మోసపోతున్నారే తప్ప ఫిర్యాదులు ఇవ్వడం లేదు. ఇలాంటి విషయాలపై ఫిర్యాదు చేయాలి.

ప్ర: సైబర్ బారినపడి డబ్బు పోగొట్టుకుంటే రికవరీ చేయడమెలా?

జ: సైబర్ మోసాలలో భాగంగా అకౌంట్ నుంచి డబ్బులు కట్ అయితే వెంటనే బాధితులు తెలంగాణ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఫోన్ 1930ని సంప్రదించి వెంటనే అకౌంట్ డిటెయిల్స్ ఇవ్వాలి.దీనినే గోల్డెన్ అవర్ అంటారు.అలా చేయడం వల్ల వేరే వారి అకౌంట్‌ని ఫ్రీజ్ చేయడానికి అవకాశం ఉంటుంది.ఆలస్యం చేస్తే ఉపయోగం ఉండదు. వెంటనే చేయడం వల్ల అకౌంట్‌లో నుంచి పోయిన డబ్బును తిరిగి తీసుకురావచ్చు.

ప్ర: పోగొట్టుకున్న ఫోన్‌లను కనిపెట్టడం ఎలా?

జ: ఎవరైనా తమ ఫోన్‌లను పోగొట్టుకుంటే సీఈఐఆర్ పోర్టల్‌ను ఉపయోగించి ఫోన్‌లను కనిపెట్టవచ్చు. ఫోన్ పోగొట్టుకున్న వారు పోర్టల్‌లో పోయిన సెల్‌ఫోన్ వివరాలను నమోదు చేయాలి. సంబంధిత పోలీస్ అధికారులు ఫోన్‌లను ట్రేస్ చేస్తారు. వేరేవారు ఉపయోగించకుండా పోర్టల్ ద్వారా బ్లాక్ చేసుకోవడానికి వీలుంటుంది. దొరికిన తరువాత అన్‌బ్లాక్ చేసుకోవచ్చు.

నేడు అబాకస్, వేదిక్ మ్యాథ్‌లో నేషనల్ కాంపిటీషన్

కూకట్‌పల్లి: విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ ఆధ్వర్యంలో అబాకస్, వేదిక్ మ్యాథ్స్‌లో నేషనల్ లెవల్ కాంపిటీషన్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. కూకట్‌పల్లిలోని వివేక్‌నగర్‌లోని పీఎస్ఎం హైస్కూలులో ఆదివారం ఉదయం 8.30 గంటలకు కాంపిటేషన్ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు.

'రంజిత్ రెడ్డి విజయానికి కృషి చేస్తాం'



ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్ శనివారం మైనార్టీ సోదరులతో కలిసి చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్ విజయానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ తరపు నుంచి రంజిత్‌రెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షౌకత్ అలీ మున్నా, ఇస్మాయిల్, షబ్బీర్, నజీర్, షకీల్ మున్నా, ఇమామ్, ఖలీల్, నవాజ్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో 'క్లీనప్ డ్రైవ్'

రాయదుర్గం: గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ పర్యవేక్షణలో వాలంటీర్లు, శానిటరీ విభాగం, హార్టికల్చర్ విభాగం సహకారంతో శనివారం క్యాంపస్‌లోని హ్యూమానిటీస్ భవన పరిసరాల్లో క్లీనప్ డ్రైవ్ నిర్వహించారు. అంతేకాకుండా హ్యూమానిటీస్ భవనం అప్రోచ్ రోడ్డుకు ఇరువైపులా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూ ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర్ బి కృష్ణయ్య మాట్లాడుతూ వర్షాకాలం ఆరంభంలో హరితహారం మొక్కలు నాటి వాటిని పెంచేలా చూస్తామని, మిగతా రోజుల్లో క్లీనప్ డ్రైవ్ చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, శానిటరీ విభాగం, హార్టికల్చర్ విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తదితరులు

ఆల్విన్‌కాలనీ: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం కమల ప్రసన్న నగర్ కాలనీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావుతో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సీనియర్‌నాయకుడు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జెండాను ఎగరవేస్తున్న తూము శ్రావణ్‌కుమార్ తదితరులు

ఫతేనగర్ డివిజన్ పరిధిలో..


బాలానగర్: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పార్టీ కార్యాలయం వద్ద శనివారం పార్టీ జెండాను కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి రాములు, డివిజన్ అధ్యక్షుడు కంచి భిక్షపతి, డివిజన్ జనరల్ సెక్రటరీ సుదర్శన్‌రెడ్డి, శంకర్ గౌడ్, అఫ్జల్, రాజు, ఉమావతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మూసాపేట వడ్డెర బస్తీలో..


మూసాపేట: బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ శనివారం మూసాపేట వడ్డెర బస్తీలో డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్‌తో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నా, లేకున్నా ఎప్పుడు తెలంగాణ ప్రజా క్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసేది గులాబీ జెండా ఒక్కటేనని అన్నారు.సీనియర్ నాయకుడు జిల్లా గోపాల్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కర్క స్వామి, తుకారాం, సత్యనారాయణ, విష్ణు, రాజ్‌కుమార్, రాజు, రవిసింగ్, శ్యామల, రమాదేవి, శాంత, పద్మ, శోభ, ఉమాదేవి, లావణ్య పాల్గొన్నారు.

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో..

ఓల్డ్‌బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై డివిజన్ పార్టీ కార్యాలయం దగ్గర బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. సయ్యద్ ఏజాజ్, నరేందర్‌గౌడ్, మక్కాల నర్సింగ్‌రావు కర్రె జంగయ్య, ఉదయ్‌యాదవ్, పిట్ల రాజు, బల్‌రాజ్, గణేష్, ఇర్ఫాన్, మేకల హరినాథ్ పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సతీష్ గౌడ్ తదితరులు



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు

సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న నగదు సీజ్



నగదును సీజ్ చేసిన పోలీసులు

మూసాపేట: ఎన్నికల తనిఖీల్లో భాగంగా శనివారం కూకట్‌పల్లి పోలీసులు, బాలానగర్ ఎస్ఓటీ టీమ్ 23 లక్షల 5వేల 600 రూపాయలను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. బ్యాంక్‌లకు డబ్బులు రవాణా చేసే సెక్యూర్‌వాల్యూ వాహనాన్ని కూకట్‌పల్లి జయనగర్‌లో తనిఖీ చేయగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా, ఎన్నికల కమిషన్ అనుమతులు లేకుండా రవాణా చేస్తుండటంతో నగదును సీజ్ చేశామని పోలీసులు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



మూసాపేట: కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్ నాలాలో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. కూకట్‌పల్లి పోలీసుల వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్ కోర్టు సమీపంలో నాలాలో మృతదేహం ఉందని స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీమ్‌తో పరిశీలించారు. మృతదేహాన్ని బయటకు తీసి అతని గురించి స్థానికుల నుంచి ఆరా తీయగా ఎవరు గుర్తించలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

'కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం'



ప్రచారం చేస్తున్న తూము మనోజ్‌కుమార్ తదితరులు

మూసాపేట: పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాల్లో గెలవడం ఖాయమని కూకట్‌పల్లి సీనియర్ నాయకుడు తూము మనోజ్‌కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు, కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ సూచనలతో శనివారం మూసాపేట తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరగాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, శేఖర్ గౌడ్, రఘు, వేణు, సంతోష్, ఎల్లారావు, కొండలరావు, సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్, నయీమ్, సచిన్, కర్రమ్మ, జయమ్మ, జేజమ్మ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఓటరు స్లిప్‌లను అందజేస్తున్న బీఎల్‌ఓలు

కూకట్‌పల్లి: మల్కాజ్‌గిరి పార్లమెంటరీ నియోజకవర్గం జనరల్ అబ్జర్వర్ శనివారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో సమీక్ష, సమావేశం నిర్వహించారు. ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన, ఓటు ప్రాధాన్యతను వివరించి, ప్రతి ఇంటికి ఓటరు స్లిప్స్ అందజేసి, ఓటు హక్కు వినియోగించుకునేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కూకట్‌పల్లి అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన 4,82,056 ఓటరు స్లిప్‌లను 417 పోలింగ్ స్టేషన్‌ల వారీ బీఎల్‌ఓల ద్వారా ఇంటింటికీ తిరిగి ఓటర్ స్లిప్స్ అందజేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మే 13న జరిగే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

30న ప్రజా ఉద్యమ అమర కళాకారుల సంస్మరణ సభ

పంజగుట్ట: ప్రజా ఉద్యమ కళాకారుల వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజా ఉద్యమ అమర కళాకారుల సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు వేదిక వ్యవస్థాపకులు డోలక్ యాదగిరి, అముల యాదగిరి తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కార్యక్రమ కరపత్రాన్ని ఆయన విశ్వజన కళామండలి వ్యవస్థాపకులు మాస్టార్జీ, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు కె.సి.ఎస్.ప్రసాద్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణలో జరిగిన అన్ని ఉద్యమాలకు జీవం పోసింది కళాకారులే అని ప్రతి పల్లెలో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేశారని గుర్తుచేశారు. అందర్నీ స్మరించుకునేందుకు ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సాయిరాం, ఖాశీం, దయ, ఇంద్రవెల్లి రమేష్ పాల్గొన్నారు.

ఐరా డ్యాన్స్ స్టూడియో ప్రారంభం



స్టూడియోను ప్రారంభిస్తున్న మామిడి హరికృష్ణ, శ్రవ్య మానస భోగిరెడ్డి

మోతీనగర్: మోతీనగర్‌లోని జనప్రియ ఎదురుగా రెండు అంతస్తులలో అన్ని ఆధునిక సాంకేతిక హంగులతో ఏర్పాటైన ఐరా స్టూడియోను శనివారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, కూచిపూడి నృత్య గురువు డాక్టర్ సుధాకర్, శ్రవ్య మానస రీసెర్చ్ గురువర ప్రొఫెసర్ ఎం.ఎస్. శివరాజు జ్యోతి ప్రజ్వలన చేసి ఐరా స్టూడియోను ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండు రోజుల పాటు సినీ, సంగీత రంగాల నృత్య కళాకారులతో కళా, సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ కళాకారులు అప్పాజీ, ఉత్తేజ్, రాజీవ్, సంజీవ్, ప్రభావతి వర్మ, జయా నాయుడు, నృత్య దర్శకులు శ్రీధర్ రెడ్డి, రచయిత సత్యదేవ్, నటరాజ్ భట్, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ఈ వేడుకలకు ఆహ్వానించామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐరా స్టూడియో శాఖ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నృత్య కళాకారిణి, డబ్బింగ్ ఆర్టిస్ట్ శ్రవ్య మానస భోగిరెడ్డి మాట్లాడుతూ ఐరా స్టూడియోలో నాటక సమాజాలు, సాంస్కృతిక సంస్థల వారు రిహార్సల్స్ కోసం, వీడియో షూట్‌లు, ఫొటో షూట్‌లు, వర్క్‌షాపులాంటివి నిర్వహించుకోవచ్చన్నారు. అదే విధంగా కళాకారులు తమ కళా ప్రతిభని పెంపొందించుకొని, ప్రదర్శించడానికి తగిన వేదిక లేని పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ కళాకారులు ఈ స్టూడియోను సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 7 నుంచి 10 గంటల మధ్య నిబంధనలకు లోబడి ఉపయోగించుకునే అవకాశం కల్పిస్తామని ఆమె తెలిపారు.

సైబర్ సెక్యూరిటీ ప్రోగ్రామ్‌పై ఎంఓయూ

బంజారాహిల్స్: ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ల కోసం వినూత్న సైబర్ సెక్యూరిటీ ప్రోగ్రామ్ నిర్వహణకై కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్శిటీకి చెందిన కేఎల్‌హెచ్ హైదరాబాద్ క్యాంపస్, ఫోర్టినెట్ పరస్పరం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ మేరకు ఇరు సంస్థల ప్రతినిధులు శనివారం ఎంఓయూ పత్రాలను మార్చుకున్నారు. కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ మాట్లాడుతూ... సైబర్ సెక్యూరిటీ రంగంలో ఔత్సాహిక గ్రాడ్యుయేట్లను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ఈ ప్రోగ్రాం ఎంతగానో దోహదపడుతుందన్నారు. డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ నైపుణ్యానికి ఎంతగానో డిమాండ్ ఉందన్నారు. ఆ డిమాండ్ అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఫోర్టినెట్ ఏపీఏసీ రీజియన్ ప్రోగ్రామ్ హెడ్ కుసలా గాడే, కేఎల్‌హెచ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి'

మూసాపేట: రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబూరావు కోరారు. శనివారం బాలాజీనగర్ డివిజన్‌లోని ప్రగతినగర్, చిత్తారమ్మనగర్, ముష్కిపేట్‌లలో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బాలాజీనగర్ డివిజన్ ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. మాజీ కార్పొరేటర్ బాబూరావు, డివిజన్ అధ్యక్షుడు సీహెచ్. ప్రభాకర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు అనితా శ్రీపాద, డివిజన్ మహిళా అధ్యక్షురాలు అరుణాశెట్టి పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యం..

కూకట్‌పల్లి: బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. శనివారం కేపీహెచ్‌బీ డివిజన్ 5వ ఫేజ్, నార్త్ బ్లాక్, ఎస్ఎస్ఎల్, లోధ నుంచి 4వ ఫేజ్ వరకు ఇంటింటికీ తిరుగుతూ ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుకున్నామన్నారు. కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, సురేష్ రెడ్డి, వెంకటరెడ్డి, కట్టా నరసింహారావు, రాజేష్, సాయి శ్రీనివాస్, పాతూరు గోపి, శేఖర్ రెడ్డి, రామయ్య పాల్గొన్నారు.

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో..

ఓల్డ్ బోయిన్‌పల్లి: మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లో నాయకులు ముమ్మర ప్రచారం ప్రారంభించారు. శనివారం సాయంత్రం డివిజన్ పరిధిలోని గంగపుత్ర సంఘం నుంచి ఎల్‌బీనగర్, భవానీనగర్ ప్రాంతాల్లో కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం చేశారు. నరేందర్‌గౌడ్, ఇర్ఫాన్, హరినాథ్, వాసుయాదవ్, బల్‌రాజు, మక్కాల సత్యనారాయణ, బుర్రి యాదగిరి పాల్గొన్నారు.



ప్రచారంలో కార్పొరేటర్ శ్రీనివాసరావు తదితరులు



బాలాజీనగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శిరీష బాబూరావు